


# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

బుధవారం 09 అక్టోబర్ 2024

4 పేజీలు




### మూల నక్షత్రం రోజున సరస్వతి మాతకు సీఎం చంద్రబాబు

# పట్టువస్త్రాల సమర్పణ

- ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలోనూ మూడు క్యూ లైన్ల ద్వారా అనుమతుల మేరకు అమ్మవారి దర్శనానికి వెసులుబాటు
- అందరికీ సర్వదర్శనమే
- వీఐపి, వీవీఐపీ, అంతరాలయ దర్శనాల బంద్
- సమయానుకూలంగా ట్రాఫిక్ నియంత్రణ
- సామాన్య భక్తులకు ఇబ్బందులు ఉండవు
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**విజయవాడ, అక్టోబర్ 8 మనం ప్రతినిధి :** శరన్నవరాత్రి ఉత్సవాలలో అత్యంత కీలకమైన అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల రద్దీని నియంత్రించడంతో పాటు వారికి సులభతరమైన దర్శనం కల్పించేందుకు సేవలందిస్తున్న వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు భక్తులకు అందిస్తున్న త్రాగునీరు, పాలు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలను కూడా మొత్తం ఐదు క్యూలైన్లల్లో ఉన్న అవసరమైన ప్రతి భక్తుడికి అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలోనూ మూడు క్యూ లైన్ల ద్వారా అనుమతుల మేరకు అమ్మవారి దర్శనానికి వెసులుబాటు కల్పిస్తామన్నారు. ఏ ఒక్క భక్తుడు కూడా ఇబ్బంది పడకూడదని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను అనుసరించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. లక్షల్లో తరలిరా నున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా కొండపై సౌకర్యాలను పెంచా మన్నారు. సాధారణ సంద ర్భాల్లో ఉండే దర్శనం టికెట్ల ధరలు బుధవా రంనాడు ఉండబోవన్నారు. మూలా నక్షత్రం రోజున అమ్మవారి దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడు వీఐపి దర్శనం మాదిరిగానే ఎటువంటి రుసుము చెల్లించకుండా సంతృప్తికర దర్శనం పొందేందుకు దేవదాయ శాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. బుధవారం తెల్ల వారుజామున మూడు గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవు తాయన్నారు. మధ్యాహ్నం 2-3 గంటల మధ్య గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీసమేతంగా ఇంద్రకీలాద్రికి చేరుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.

కార్యక్రమానికి రావాలని దేవాదాయ శాఖ తరపున ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిని ఆహ్వానించామ న్నారు. మూలా నక్షత్రం నేపథ్యంలో ఎవరికీ కూడా అంతరాలయ దర్శన ప్రవేశం ఉండద న్నారు. ముఖ్యమంత్రి భద్రతా విభాగ కార్యాలయం సూచించిన కొద్దిమంది ప్రజా ప్రతినిధులకు మాత్రమే అం తరాలయ (మిగతా 2లో..

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మూలా నక్షత్రం తిథి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ఇంద్రకీలాద్రి దిగువన ఉన్న మోడల్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దసరా ఉత్సవాల నిర్వహణ ప్రత్యేక అధికారి రామచంద్రమోహన్, దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, దుర్గగుడి ఈవో కె.ఎస్.రామారావులతో కలిసి మంత్రి మాట్లాడారు.



# మంత్రి సుభాష్ ప్రత్యేక పూజలు

**కాట్రేనికోన, అక్టోబర్ 8 మనం న్యూస్ :** చింతలమెరక గ్రామంలో మంగళవారం శ్రీ విజయలక్ష్మి దుర్గ అమ్మవారు నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సీనియర్ నాయకులు గుత్తుల సాయి ఆలయంలో పూజలు నిర్వహించారు, తరువాత గ్రామస్తులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కముజు లక్ష్మీ రమణ రావు, విత్తనాల వెంకటరమణ, విత్తనాల శ్రీనివాసరావు, వనచర్ల బాబి, నాగిడి నాగేశ్వరరావు, గెద్దనపల్లి సర్పంచ్ దంతులూరి సీతా రామ కృష్ణ, వెంట్రు సుధీర్, కముజు సర్వేష్ స్థానిక గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన తాడేపల్లిగూడెం ఆర్డీవో యమ్మనూరి భవాని శంకరి



**తాడేపల్లిగూడెం ఆర్డీవోగా సోమవారం బాధ్యతలు చేపట్టిన యమ్మనూరి భవాని శంకరి**

**భీమవరం, అక్టోబర్ 8 మనం బ్యూరో :** మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని తాడేపల్లిగూడెం ఆర్డిఓ యమ్మనూరి భవాని శంకరి మర్యాదపూర్వ కంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీరికి అభినందనలు తెలిపారు. డివిజన్ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తాడేపల్లిగూడెం ఆర్డీవోగా యమ్మనూరి భవాని శంకరి సోమవారం రాత్రి పొద్దు పోయాక బాధ్యతలను స్వీకరించారు. వీరు అనంతపురం జిల్లా కదిరి ప్రాంతానికి చెందిన వారు. ఇంజనీరింగ్‌లో ఇ.సి.ఇ పట్టభద్రులు. వీరి తల్లిదండ్రులు ఉపాధ్యా యులు. వీరు 2022 బ్యాచ్ గ్రూప్ వన్ ఆఫీసర్‌గా ఎంపికయి శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మొదట పోస్టింగు ఏలూరు జిల్లా నూజివీడు ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరి గిన రాష్ట్రస్థాయి బదిలీలలో (మిగతా 2లో..




### గడువు తేదీలో ఈఎంఐ చెల్లించకపోతే క్రెడిట్ కార్డ్ పేరుతో

# నిలువు దోపిడీ యే

గడువు తేదీలో ఈఎంఐ చెల్లించలేని వారి పాలిట క్రెడిట్ కార్డు నిలువు దోపిడీగా మారిందనే విమర్శలు వెల్లువెతుతున్నాయి. బ్యాంకు ఏజెంట్ లు ఒత్తిడితో క్రెడిట్ కార్డు తీసుకుంటే అదే వారి పాలిట శాపంగా మారుతుంది. ఒకవేళ జీతాలు పడక, ఆదాయం చేతికి సకాలంలో అందక ఈఎంఐ వాయిదా కట్ట లేకపోతే వారి జేబులకు క్రెడిట్ కార్డు పేరుతో పెద్ద చిల్లె పెట్టేస్తున్నారు.

**పాలకొల్లు, అక్టోబర్ 8, మనం ప్రతినిధి :** ఓ వ్యక్తి జనవరి,2024 నెలలో ఏస్బీఐ క్రెడిట్ కార్డుతో రూ.18,500తో ఇన్వర్టర్ కొని అక్టోబర్ నాటికి దబదపాలుగా రూ.13,429 కట్టాడు. అయితే ప్రతినెల రు. 22 47 చొప్పున కట్టలేకపోయాడు. దీంతో అక్టోబర్ నాటికి ఇంకా రూ.21,326 రూపాయలు కట్టాలని మెసేజ్లు పంపారు. చేసేదే లేక ఆ వ్యక్తి మొత్తం చెల్లించేశాడు. అప్పటికి మొత్తం తొమ్మిది నెలలకు కట్టినది 34,755 రూపాయలు. దీన్నిబట్టి సుమారుగా తీసుకున్న దానికంటే కేవలం 9 నెలలో డబల్ అమౌంట్ కట్టుకోవాల్సి దుస్థితి ఏర్పడింది. ఈ లెక్కన చూస్తే ?10 వడ్డీ కిడుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ఎక్కడ ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు పేదవారికి రెండు, మూడు రూపాయలు వడ్డీ వేసి అప్పులు ఇస్తే వారికి కట్టొద్దని, అప్పు ఇచ్చినన వారిపై చర్యలు తీసుకుంటామని నీతులు చెప్పే ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలే ఇలా నిలువు దోపిడీ చేస్తుంటే ఏం చేస్తున్నాయని విమర్శిస్తున్నారు. కావున క్రెడిట్ కార్డులు పేరుతో దోపిడీ చేసే సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### పామాయిల్ ప్యాకెట్

# రూ.115కే

- ఈ నెల 9వ తేదీ నుంచి అన్ని రైతుబజార్లలో అందుబాటు.
- జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా



**విజయవాడ, అక్టోబర్ 8 మనం న్యూస్ :** పెరిగిన వంట నూనెల ధరలను దృష్టిలో ఉంచుకొని ఈనెల 9వ తేదీ బుధవారం నుంచి అన్ని రైతు బజార్లలో రూ.115కే పామాయిల్ ప్యాకెట్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా తెలిపారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ నిధి మీనా.. పౌరసరఫరాల అధికారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు తదితరులతో జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ధనల స్థితిగతుల మేరకు రైతు బజార్లలో గతంలో బియ్యం, కందిపప్పు తదితర నిత్యవసర సరుకులను తక్కువ ధరలకు రైతు బజార్లలో అందుబాటులో ఉంచడం జరిగిందని.. ఇదేవిధంగా ఇప్పుడు వంట నూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో పామాయిల్‌ను తక్కువ ధరకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ ఏర్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి పాపారావు, వ్యాపార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మూల నక్షత్రం రోజున సరస్వతి మాతకు సీఎం చంద్రబాబు పట్టువస్త్రాల సమర్పణ

(మొదటిపేజీ తరువాయి)

దర్శనం ఉంటుందన్నారు. దర్శనం అనంతరం వేద పండితులు చంద్రబాబుకు తీర్థ, ప్రసాదాలు వేదాశీర్వచనం అందజేస్తారన్నారు. ఇటీవల నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడి సంభవించిన ప్రమాదం తాలుకూ ఫొటో ఎగ్జిబిషన్ ప్రదర్శిస్తామని, సమయాభావాన్ని బట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తారని చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రాక సందర్భంగా నగరంలో కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. డైనమిక్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా సమయానుకూలంగా ఈ ఆంక్షలు ఉంటాయన్నారు. కనకదుర్గా ఫ్లైవోవర్‌పై ఎటువంటి ఆంక్షలు లేవని వివరించారు. కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఉన్న ఫ్లైవోవర్‌పై రాకపోకలు పూర్తిగా నిషేధిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 4500 మంది పోలీసులు శరన్నవరాత్రి ఉత్సవాలలో విధులు నిర్వహిస్తుండగా మరొక 1100 మంది పోలీసులు 110 హోల్డింగ్ టీంలుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన తాడేపల్లిగూడెం ఆర్డీవో యమ్మనూరి భవాని శంకరి

(మొదటిపేజీ తరువాయి)

వీరిని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఆర్డీవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం, సోమవారం ఆర్డీవోగా బాధ్యతలను చేపట్టడం జరిగింది.

## కాపు, బలిజ సంక్షేమ సేన అధ్యక్షులుగా నల్లజర్ల మహేష్





**కైకలూరు, అక్టోబర్ 8 మనం న్యూస్ :** కైకలూరు నియోజకవర్గం కాపు బలిజ సంక్షేమం సేన అధ్యక్షులుగా నల్లజర్ల మహేష్ ఎంపికైన సందర్భంగా ఈరోజు ఆంధ్ర- తెలంగాణరాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి)బీజేపీ సీనియర్ నాయకులు చిట్టూరి రవీంద్ర, జనసేన కైకలూరు నాయకులు నల్లగోపుల వెంకట చలపతి రావు , కాసా ప్రభాకర్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూ కాపు బలిజ సంక్షేమ సేన అభివృద్ధి పదంలో నడిపించాలని వెనుకబడిన వారిని గుర్తించి వాళ్ళకి అనేక ప్రయోజనాలు కలిగించేలా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కాళ్లపాలెం బుజ్జి ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లజర్ల మహేష్ చిన్న వయసులోనే ఇంత మంచి స్థానాన్ని సంపాదించారని, ఆయన ప్రతి కార్యక్రమంలో పాల్గొని తన వంతు సహాయం తను చేస్తున్నారని నల్లజర్ల మహేష్ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అంచలంచలాగా ఎదగాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జి, చిట్టూరి రవీంద్ర, మాజీ ఎంపీపీ, బిజెపి సీనియర్ నాయకులు, నల్లగోపుల వెంకట చలపతి రావు కైకలూరు నియోజకవర్గం జనసేన సెంట్రల్ జోన్ కో కన్వీనర్, కాసా ప్రభాకర్, సానా సతీష్, చిట్టూరి సురేష్, సాన మీనా సరస్వతి, అందుగల లాలు, ఈసర్ల భీష్మ శీను, ఎండి.అస్లాం, మారు బోయిన రాజేష్, జడ్డు సుబ్రహ్మణ్యం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాట్రేనికోనలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




**కాట్రేనికోన, అక్టోబర్ 8 మనం న్యూస్ :** మండలం పరిధిలోని కాట్రేనికోన గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. వ్యవసాయశాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవ సాయాధికారి తెలిపారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అన్ని శాఖల ఆధ్వర్యంలో పరిష్కారం చూపడం వ్యవసాయన్నీ లాభసాటిగా చేయడం పొలం పిలుస్తుంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ జ్యోతిర్మయి, జిల్లా రైతుల శిక్షణా కెంద్రమ్ ఏడిఏ రాజశేఖర్, ఏ ఓ మనోహర్, పాల్గొని వరి పంటలో సస్య రక్షణ మరియు ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో ఈ సమయము లో వచ్చే సుడి దోమ, బాక్టీరియా ఎండుతెగులు గురించి రైతులకు సూచనలు చేశారు. రైతులు 50 శాతం రాయితీ పై వ్యవసాయ పని ముట్లు ఆయిల్ ఇంజిన్స్ మరియు బరకాలు ఇవ్వాలని రైతులు ఎక్కువ మంది అడగడం జరిగింది...ఈ కార్యక్రమంలో పశు సం వర్ధక శాఖ సిబ్బంది మాట్లాడుతూ 50శాతం రాయితీ పై పశువుల దాణ ఇస్తున్నామని పాడి రైతులు అందరు వినియోగిం చుకోవాలని తెలియజేయడం జరిగింది. ధాన్యం కొనుగోలుకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్టు, ఇకనుండి రైతులకు కావల్సిన మిల్లుకు ధాన్యం పంపించుకోవచ్చు అని వ్యవసాయ అధికారి తెలియపరిచారు. మత్య శాఖ, మార్కెటింగ్, వ్యవసాయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పిఠాపురం పట్టణ పోలీస్‌స్టేషన్లను సందర్శించిన కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**గొల్లప్రోలు, అక్టోబర్ 8 మనం న్యూస్ :** మంగళవారం సాయంత్రం కాకినాడ జిల్లా ఎస్పీ పిఠాపురం పట్నం పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను భవనాన్ని పరిశీలించారు పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన క్రైమ్ రికార్డులనుపరిశీలించారు పోలీస్ స్టేషన్ఎస్ఐకుపలుసూచనలు వివరించారు దీనిలో భాగంగా స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ప్రతి ఒక్క కేసు రికార్డులు పొందుపరచాలని పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని వారి సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శితుండగాపిఠాపురంసర్కిల్ ఇన్స్పెక్టర్ గున్నా బత్తుల శ్రీనివాసు ఎస్సై మణికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.




## అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి- ఎస్ఐ అవినాష్

**కాట్రేనికోన, అక్టోబర్ 8 మనం న్యూస్ :** కాట్రేనికోన మండలంలో తీరప్రాంత గ్రామాలైన చిర్రయానం, నీలరేవు, జి కే పోర మొల్లెటిమొగ, కొత్తపాలెం, పల్లం, పోరా గ్రామాలలో దసరా పండగ సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు, మరియ అశ్లీల నృత్యాలు నిర్వహించరాధని కాట్రేనికోన ఎస్ ఐ అవినాష్ హెచ్చరించారు. మంగళవారం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామస్తులుకు అవగాహన సదస్సులో అయన మాట్లాడారు దసరా పండగ సందర్భంగా నిర్వహించే ఉత్సవాలలో యువతను సన్మార్గంలో నడిపించు మంచి కార్యక్రమాలను



నిర్వహించాలని, నీతిని బోధించు సాంఘిక నాటకాలు, యువతను ఉత్సాహపరిచే స్పోర్ట్స్ వంటి కార్యక్రమాలు, జీవితాభివృధికి సహకరించే అవగాహన ప్రోగ్రామ్స్ ఏర్పాటు చెయ్యాలని ఉత్సవ కమిటీనీ అవినాష్ కోరారు. అదేవిధంగా యువతను చేడుదారి పట్టించే అశ్లీల నృత్యాలు లాంటివి ఏర్పాటు చేస్తే సదరు ఈవెంట్ ఆర్గనైజర్లతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులను కూడా అరెస్టు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు శిక్షణ తరగతులు



**తాళ్లపూడి, అక్టోబర్ 8 మనం న్యూస్ :** పంచాయతీ పరిపాలనపై అవగాహన కల్పిస్తూ ప్రజా ప్రతినిధులయిన వార్డ్ మెంబెర్లకు ఉప సర్పంచులు కు ప్రభుత్వం మూడు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో జరిగిన ఈ శిక్షణా తరగతులు కార్యాక్రమనికి ఎంపీడీఓ టి.బి.వి. రమణ అధ్యక్షత వహించారు. ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీ, రెవిన్యూ, ఐ.సి.డి.ఎస్ శాఖలకు సంబంధించిన అధికారులు శాఖ పరమైన విషయాల ను సభ్యులకు తెలియ చేశారు. ఎంపీడీఓ తో పాటు ఈఓపిఆర్డీ వీరన్న,; ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్, ఆర్.డబ్ల్యూ ఎస్ఏ.ఈ సూర్జహాన్, ఇంజనీరింగ్ సహాయాధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లతో దుర్గాదేవికి అలంకరణ..



- ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**మైలవరం అక్టోబర్ 08 మనం న్యూస్ :** దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆరోవ రోజు శ్రీమహాలక్ష్మి దేవీ అవతారంలో దర్శనమిచ్చింది. స్థానిక శ్రీ దుర్గా భవాని టాక్సీ స్టాండ్ ఓనర్స్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా దేవీ నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆరోవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవీ అవతారంలో దర్శమించిన అమ్మవారికి 18 వేల రూపాయల కరెన్సీ నోట్లతో మండపాన్ని అలంకరించి భక్తిని చాటుకున్నారు. 10, 50, 100 విలువైన కరెన్సీ నోట్లను దండలుగా అల్లి అమ్మవారి మెడలో పూలమాలగా అలంకరించారు. కరెన్సీ నోట్లతో మండపాన్ని అలంకరించారు. దుర్గాదేవి అమ్మవారిని ధనలక్ష్మి అవతారంలో పూజించారు. తమ కుటుంబాలను ప్రజలను ధనలక్ష్మి దేవి కటాక్షించాలని వేడుకున్నారు.

## చోరీకి గురైన మోటార్ బైక్ ప్రత్యక్షం

**తాళ్లపూడి, అక్టోబర్ 8 మనం న్యూస్ :** కడియం మండలం పోట్టిలంక గ్రామస్థుడు కొత్తపల్లి నారాయణ గత నెల 5వ తేదీన మండల కేంద్రమైన తాళ్లపూడి వచ్చిన సందర్భంలో పోగొట్టుకున్న పేషన్ ప్రో ఏ.పి 40 బీజే 6502 నెంబర్ గల మోటార్ బైక్ మంగళ వారం ఎస్సై రామకృష్ణ చేపట్టిన వెహికల్ చెకింగ్ సమయం లో పట్టుబడింది. ఆగస్టు 5 న; తాళ్ళపూడి బస్ స్టాండ్ సెంటర్ లో గల హోటల్ బయట పార్క్ చేసిన బండిని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకు; పోయినట్లు; కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం తాళ్ళపూడి లో వెహికల్ చెకింగ్ సమయం లో; ఆనందేల్లి వీర్రాజు, పెనకన మెట్ట గ్రామానికి చెందిన వ్యక్తి అదే బండిని; వేసుకు వస్తుండగా తన సిబ్బంది సహాయం తో స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, తాళ్ళపూడి ఎస్సై తోట రామకృష్ణ తెలిపారు.



## కాట్రేనికోన కార్యదర్శిగా జెవివి

**కాట్రేనికోన, అక్టోబర్ 8 మనం న్యూస్ :** కాట్రేని కోన పంచాయతీ కార్యదర్శిగా జెవివి సత్యనారాయణ మంగళవారం బాధ్యత స్వీకరించారు. ఈయన గతంలో ఇదే పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు. మండలంలో వివిధ పంచాయతీల్లో కార్యదర్శిగా చేసిన అనుభవం కూడా ఉంది. ప్రజా ప్రతినిధుల సహకారంతో పంచాయతీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాటు



**తాళ్లపూడి, అక్టోబర్ 8 మనం న్యూస్ :** తిరుగుడుమెట్ట గ్రామంలో మండల తహసీల్దార్ రవీంద్రనాథ్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది మరియు ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ ఖరీఫ్ 2024 సీజన్ నందు ధాన్యం కొనుగోలులో రైతులు జిపిఎస్ వాహనాలలో మాత్రమే మిల్లులకు ధాన్యాన్ని పంపవలసి ఉంటుందనీ అయితే మిల్స్ రాండమైజేషన్ ద్వారా కాకుండా రైతులకు దగ్గర్లో ఉన్న మిల్స్‌కు ట్రక్ షీట్ జెనరేట్ చేయించుకోవచ్చునని తెలిపారు.గోనె సంచులు డ్యామేజ్ లేకుండా మంచి గోనె సంచులను పిపిసిలకు మిల్స్ ద్వారా సరఫరా చేయబడతాయి అని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రుచిత, సివిల్ సప్లైస్ డిటి దివాకర్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా పార్వతి అమ్మవారు



**పాలకొల్లు, అక్టోబర్ 8, మనం ప్రతినిధి :** స్థానిక పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం నాడు పార్వతి అమ్మవారిని శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. ఈవో ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# సాల్వ్ ఫర్ టుమారో విజేతలను ప్రకటించిన సామ్‌సంగ్ ఇండియా




**గాంధీనగర్, అక్టోబర్ 8 మనం న్యూస్ :** సామ్‌సంగ్;తమ ప్రతిష్టాత్మక జాతీయ విద్య, ఆవిష్కరణల పోటీ అయిన 'సాల్వ్ ఫర్ టుమారో 2024' గెలుపొందిన జట్లను ప్రకటించింది. పలు విభాగాల్లో ఎకో టెక్ ఇన్నోవేటర్, మెటల్ బృందాలను విజేతలుగా;సామ్‌సంగ్;ఇండియా ప్రకటించింది. అస్సాంలోని గోలాఘాట్‌కు చెందిన ఎకోటెక్ ఇన్నోవేటర్ స్కూల్ ట్రాక్‌లో కమ్యూనిటీ ఛాంపియన్‌గా నిలవగా, కర్ణాటకలోని ఉడిపికి చెందిన 'మెటల్';యూత్ ట్రాక్‌లో ఎన్విరాన్‌మెంట్ ఛాంపియన్‌గా ప్రకటించబడింది. స్కూల్ ట్రాక్‌లో కమ్యూనిటీ ఛాంపియన్ అయిన ఎకో టెక్ ఇన్నోవేటర్ రూ. 25 లక్షలు, యూత్ ట్రాక్‌లో ఎన్విరాన్‌మెంట్ ఛాంపియన్ అయిన మెటల్ రూ. 50 లక్షలు అందుకుంది. యూత్, స్కూల్ ట్రాక్‌లు రెండింటి నుండి రెండు జట్లు రూ. 1 లక్ష నగదు బహుమతితో గుడ్‌విల్ అవార్డును గెలుచుకున్నాయి. ఈ రెండు ట్రాక్‌ల నుండి మరో రెండు జట్లు రూ. 50,000తో సోషల్ మీడియా ఛాంపియన్ అవార్డును అందుకున్నాయి.

# 10 లీటర్ల నాటు సారాతో వ్యక్తి అరెస్ట్



**జగ్గంపేట, అక్టోబర్ 8 మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో 10 లీటర్ల సారా తో వ్యక్తిని అరెస్టు చేసినట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు తెలిపారు. కాట్రావులపల్లి గ్రామంలో అక్రమంగా నాటు సారా తరలిస్తున్నట్లు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం తనిఖీలు చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

# మహిళలకు భద్రత కల్పించాలి

◆ ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య డిమాండ్




**కుక్కునూరు, అక్టోబర్ 8 మనం న్యూస్ :** మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్ట చట్టాలు కల్పించాలని ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య డిమాండ్ చేశారు.కుక్కునూరు మండలంలోని బండారిగూడెంలో మంగళవారం వంజం నందిని అధ్యక్షతన శాఖా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి వరకా శ్యామల, మన్నవ. యామిని పాల్గొని మాట్లాడారు. రోజు రోజుకి మహిళలలు, చిన్నారులపై లైంగిక దాడులు, అఘాయిత్యాలు వంటి దుశ్చర్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అభం..శుభం తెలియని చిన్నారులను చిదిమేయడం ఎంతో అమానుషం అని వాపోయారు.లైంగిక దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను అమలు చేసి మహిళలకు, చిన్నారులకు భద్రత కల్పించాలి ప్రభుత్వాన్ని కోరారు. వెకిలి చేష్టలకు ఒడిగడుతున్న కామాంధులను నడి రోడ్డుపై ఉరి తీయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా బండారిగూడెంలో గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని ప్రధానంగా రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. కాగా మద్యం మత్తులో కూడా కొందరు మహిళలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం ఆలోచించి మద్య పాన నిషేధానికి శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మడివి. సమిత, ముస్కి.మంగ, ముస్కి. సౌందర్య, వంజం, గంగ తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక సమావేశంలో ప్రోటోకాల్ పాటించని అధికారులు



**తాళ్లపూడి, అక్టోబర్ 8 మనం న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం నిర్వహించే పలు సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు తో పాటు ఎన్డీయే నాయకులకు సమానంగా ప్రాతినిధ్యం కల్పించటం పట్ల పెద్దేవం గ్రామ ఉప సర్పంచ్, వైకాపా జిల్లా ప్రచార కార్యదర్శి తోట రామకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేశారు.; అవగాహన సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పరిపా లనా పరంగా ప్రజా ప్రతినిధులకు ఎన్నో హక్కులు; ఉన్నాయని సమావేశాల్లో చెబుతున్నా అవి అమలులో శూన్యంగా ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఎన్డీయే కూటమి నాయకులు ప్రోటోకాల్ కి విరుద్ధంగా పంచాయతీ సమావేశాల్లో పాల్గొనటం, సర్పంచులు తీర్మానాలు గౌరవించక పోవటం పట్ల అభ్యంతరం తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా జరిగితే పార్టీ పరంగా తీవ్రంగా కండిస్తున్నామని వ్యతిరేకిస్తున్నామన్నారు.

# స్కానింగ్ సెంటర్లపై పటిష్టమైన నిఘా ఉండాలి


## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం, అక్టోబర్ 8 మనం న్యూస్ :** గర్భస్థ పిండ ఆరోగ్యం పరిశీలనకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణను, వెల్లడి, లింగ ఎంపిక నిషేదం పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. స్కానింగ్ ఫారం ఎఫ్ వివరాలను నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడిని అరికట్టేలా అధికారులు డేకాయ్ ఆపరేషన్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లింగం నిర్ధారణను వెల్లడించడం నిషేధమని, డేకాయి నిర్వహించి స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ ఫలితాలు వెల్లడించే వారిని కఠినంగా శిక్షించాలని అల్ట్రా స్కానింగ్ సెంటర్ యజమానులకు చట్టంపై అవగాహన తోపాటు శిక్షణ ఇవ్వాలని జిల్లాలోని ప్రైవేట్ వైద్యులను సమావేశ పరిచి చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే చట్ట ఉల్లంఘన హెచ్చరికలు జారీ చేయాలన్నారు. జిల్లాస్థాయి టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు పనిచేయాలని సమాచారం ఇచ్చిన వెంటనే చర్యలకు ఉపక్రమించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. అబార్షన్ కొరకు డాక్టర్లు విధిగా అనుమతులు పొందాల్సిందేనని జిల్లా కలెక్టర్ చెప్పారు. లింగ నిర్ధరణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రజలకు తెలియపరచాలన్నారు. గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అబార్షన్ చేయించుకోడానికి వెళ్లే వారిపై నిఘా ఉంచాలన్నారు. అబార్షన్ కు సంబంధించిన ఔషధాల వినియోగంలో విధిగా డాక్టర్ల పిస్క్రిప్షన్ ఉండాలన్నారు. ఔషధాలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు నియంత్రణ ఉండాలని గైనికాలాజిస్ట్ పిస్క్రిప్షన్ ఉన్న వారికే ఔషధాలు విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్ పునరుద్ధరణపై పక్కాగా పరిశీలన ఉండాలన్నారు. చట్టంపై అవగాహన కల్పించే విధంగా స్కానింగ్ కేంద్రాలు బస్టాండ్ పబ్లిక్ ప్రదేశాలలో ప్రచార పత్రాలు, గోడపత్రాలు ప్రదర్శించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణను వెల్లడిస్తే సదరు వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. నిజాయితీ, మానవతా దృక్పథంతో అధికారులు పనిచేయాలన్నారు. ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో డి సిహెచ్ఎస్ కార్తీక్, డిఎం అండ్ హెచ్ఓ దుర్గారావు దొర, అదనపు డిఎంహెచ్ఓ సీహెచ్వీ భరత లక్ష్మి, డిఐఓ సత్యనారాయణ, డిఐపిఆర్ఓ కె లక్ష్మీనారాయణ, అడిషనల్ ఎస్పీ ప్రసాద్, డాక్టర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న శివాలయంకు రెండు లక్షలు విరాళం అందించిన కాకాని బాబు అరుణ





**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 8 మనం ప్రతినిధి :** మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో శరవేగంగా నిర్మాణమవుతున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దేవస్థానంకు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు, బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణ దంపతులు మంగళవారం 2,00,000. లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ మొత్తాన్ని చెక్ రూపంలో నిర్మాణ కమిటీ చైర్మన్ గూడవల్లి వెంకట దుర్గా వర ప్రసాద్ (చిన్నా) గొట్టిపాటి రాంబాబు, వీరమాచినేని నాగయ్య, తమిరి రమేష్ చేతులకు నిర్మాణ ప్రదేశంలో అందించారు. గత ఆరు నెలల కాలంలో శంఖుస్థాపన చేసిన శివాలయం నిర్మాణం నిర్విఘ్నంగా నిరాటంకంగా కొనసాగుతూ నవంబర్ 20 వ తేదీన ప్రతిష్ట జరగనుంది. దాత దానశీలురు కాకాని బాబు మాట్లాడుతూ బాపులపాడు గ్రామంలో శివాలయం నిర్మించాలన్న ఆలోచన రావటం ఆచరణలో పెట్టడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ నిర్మాణ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. కాకాని బాబు కుటుంబ సభ్యుల భాగస్వామ్యంతో నూజివీడు రోడ్‌లో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మించగా ఆ దేవాలయానికి కాకాని బాబు ఫౌండర్ ట్రస్టీగా ఉన్నారు. అలాగే ఏలూరు రోడ్‌లోని తిమ్మనీడు గ్రామంలో కోదండ రామాలయం స్వంతంగా నిర్మించారు. అనేక దేవాలయాలకు విరాళం అందించిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు కాకాని బాబు అరుణ దంపతులు. ఆధ్యాత్మికత మరింత అభివృద్ధి చెందాలని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో ఉచితంగా ప్రతినెలలో రెండుసార్లు ప్రత్యేక పూజలు గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. శివాలయానికి 2 లక్షల రూపాయలు విరాళం అందించిన కాకాని బాబు అరుణ దంపతులను పలువురు అభినందిస్తున్నారు.

# ధన సత్తమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు





**జగ్గంపేట, అక్టోబర్ 8 మనం న్యూస్ :** స్థానిక శెట్టిబల్జిపేటలోని రామ కోవెల వద్ద దేవీ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి మండపం నుండి జగ్గంపేట పొలాల్లో వేంచేసి ఉన్న ధన సత్తమ్మ ఆలయం వరకు మంగళవారం వందలాది మహిళలు, భవానీలు భవాని నామస్మరణతో బోనాలు నెత్తిపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ విజయదశమి నవరాత్రి మహోత్స వాలు సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తులను అనుగ్రహించాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అమ్మదయ ఉంటే అన్నీ ఉంటాయని దసరా ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వైభోగుల కొండబాబు యాదవ్, సిమ్మా ముత్యాలు, వాన శెట్టి గురయ్యా, పాలికి వీరబాబు, కొప్పు అర్జున్, సిమ్మ దుర్గాప్రసాద్, కాకినాడ శ్రీను, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మార్కెట్ ధరలకు మాత్రమే కూరగాయలను వినియోగదారులకు విక్రయించాలి

## మండల తాసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్



**పోడూరు, అక్టోబర్ 8 మనం న్యూస్ :** తరగని బాధలు కరగని అప్పులు, పని పాట లేక ముందుకు కదలలేని జీవితాలు కడుపునిండా పట్టెడు అన్నం తిందామంటే పేదవాడికి దొరకని పరిస్థితి కారణం విపరీతంగా పెరిగిపోయిన నిత్యవసర సరుకులు ఊరగాయలు,ధరలు వ్యాపారులు మార్కెట్ ధరల కన్నా తమ ఇష్టానుసారంగా అమ్ముతూ ప్రజలని మోసం చేస్తున్నారని అనేక మంది గగ్గోలు పెడుతున్న పట్టించుకునే అధికారి గానీ ప్రజానాయకుడు గానీ లేకపోవడం దురదృష్టకరం,ఇక మన బాధలు ఎవరికి చెప్పుకున్నా తీర్చరులే అని తమ మనసులకు సర్దు చెప్పుకుని ఉన్న కాడికి తింటూ కొంతమంది పస్తులు ఉంటూ కూడా తమ జీవితాల్ని అమాయకమైన ప్రజలు వెల్లదీస్తున్నారు. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే పోడూరు మండల తాసిల్దార్ సయ్యద్ మౌలానా పజిల్ మంగళవారం పోడూరు గ్రామంలో కూరగాయల దుకాణాలు వద్దకు వెళ్లి ఏ కూరగాయలను ఎంతెంత ధరలకు అమ్ముతున్నారు అని వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం కూరగాయల నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ మాట్లాడుతూ కూరగాయలను మార్కెట్ ధరలకు వ్యాపారస్తులు వినియోగదారులకు విక్రయించాలని అలాకాకుండా తమకు ఇష్టం వచ్చిన ధరలకు ఊరగాయలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా అటువంటి వ్యాపారస్తులను శిక్షిస్తామని అన్నారు.అలాగే కూరగాయల ధరలను తెలిపే పట్టికను ప్రతిరోజు ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులకు సూచించారు.ఇకనుంచి కూరగాయల వ్యాపారాలు పై పటిష్టమైన నిఘా ఉంటుందని తెలిపారు. కాగా సయ్యద్ మౌలానా ఫాజిల్ కూరగాయల దుకాణాలను పరిశీలించి మార్కెట్ ధరలకు మాత్రమే కూరగాయలను విక్రయించాలని వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవడం పట్ల గ్రామంలోని ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.అంతేకాకుండా కోడి మాంసం చేపలు, అమ్మే వ్యాపారస్తులు మండల వ్యాప్తంగా ఏకమై మార్కెట్ ధరలకు కాకుండా తమకు ఇష్టం వచ్చిన ధరలకు వినియోగదారులకు విక్రయిస్తున్నారని ఇదేమిటని ప్రజలు ప్రశ్నిస్తుంటే నీకు ఇష్టం ఉంటే కొనుక్కోండి లేకపోతే వెళ్లిపోండి అనే ఘరానాగా సమాధానం చెబుతున్నారని అన్నారు. కాబట్టి ప్రజలు బాగోగులు కోరుకునే మండల తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ నీసి మాంసాలు విక్రయించే వ్యాపారాలు కూడా పరిశీలించి ఆరోజు మార్కెట్లో ఉన్న ధరలకు మాత్రమే కోడి మాంసం చేపలు అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస వర్మ తదితరులు ఉన్నారు.

# జిల్లా స్థాయి విజేతలకు అభినందనలు




**పోడూరు, అక్టోబర్ 8 మనం న్యూస్ :** వరల్డ్ స్పేస్ వీక్' సందర్భంగా భీమవరం విష్ణు విద్యా సంస్థలలో నిర్వహించిన కార్యక్రమంలో చిత్రలేఖనం విభాగంలో పోడూరు మండలం చింతలగరువు మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు రాపాక అమృత వర్షిణి (ద్వితీయ స్థానం), గుడాల టాబు శ్రీలక్ష్మి (తృతీయ స్థానం)లో నిలిచి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఇస్రో జనరల్ మేనేజర్ యం.ప్రసాద్‌ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు జి.విజయ కుమార్, జి.వి సూర్య నారాయణ, యండియం యస్‌యస్ జిల్లా సమన్వయకర్త కుక్కల కృష్ణారావు, గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్, యం.పి.టి.సి విప్పర్తి శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్, ఉపాధ్యాయుడు వీరవల్లి బాలాజీ,మండల ఉపాధ్యాయులు, యస్ యం సి చైర్మన్ బి.వీరాంజనేయులు, యుటియఫ్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి క్షేమ మూర్తి, కేతా నాగరాజు యస్ టి యు అధ్యక్ష కార్యదర్శులు యాళ్ళ డేవిడ్ రాజు,వాసంశెట్టి శ్రీనివాస రావు,విష్ణు స్కూల్ ప్రిన్సిపల్ యల్.బిందు, చిత్రలేఖన విభాగ నిర్వాహకురాలు సునీత తదితరులు విద్యార్థినులను అభినందించారు.

## పంటల సాగులో సాంకేతికతను వినియోగించి అధిక లాభాలు పొందేందుకు డ్రోన్‌ల వినియోగాన్ని విరివిగా అందుబాటులో తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**




**భీమవరం, అక్టోబర్ 8, మనం బ్యూరో :** మంగళవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశం నందు డిఆర్డిఏ, వ్యవసాయ శాఖ, బై రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంటల సాగులో డ్రోన్ ల వినియోగం కొరకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందే ఎస్ హెచ్ జిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పంటల సాగులో సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన లాభాలను పొందేందుకు డ్రోన్ ల వినియోగాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. డ్రోన్ల వినియోగించి పురుగు మందులు స్ప్రే చేయడం వలన తక్కువ మందులు, తక్కువ సమయంతో ఎక్కువ లాభం పొందవచ్చు అన్నారు. పురుగు మందులు మనుషులతో స్ప్రే చేస్తే ఎక్కువ సమయం, ఎక్కువ మందు, అధిక కూలీ ఖర్చు చెల్లించాల్సి వస్తుందన్నారు. అలాగే మందుల పిచికారి సమయంలో ఒక్కొక్కసారి వారు అనారోగ్యానికి గురుకావడం, ప్రాణాపాయస్థితికి చేరుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో ఆరు డ్రోన్లను కోరమండల్ ఫెర్టిలైజర్స్ వారు ఎస్.హెచ్.జిలను ఎంపిక చేసి అందజేయడం జరిగిందని, వారు సంబంధిత ట్రైనింగ్ పూర్తి చేసుకొని వాటిని వినియోగం లోనికి తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సుమారు పది లక్షల విలువ కలిగిన డ్రోన్ ను 80 శాతం సబ్సిడీతో మినిస్ట్రీ ఆఫీస్ కి డెవలప్మెంట్ వారు అందజేయడం జరుగుచున్నదన్నారు. ఆసక్తి కలిగిన ఎస్.హెచ్.జిలకు డ్రోన్ల వినియోగంపై నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ 15 రోజులు పాటు శిక్షణను అందజేసి సర్టిఫికెట్ ను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. తద్వారా మీరే సొంతంగా డ్రోన్ నిర్వహించి ఆదాయాన్ని సంపాదించవచ్చని తెలిపారు. ఒక్కొక్కరికి డ్రోన్ శిక్షణ ఇవ్వాలంటే సాధారణంగా రూ.40 వేలు ఖర్చు అవుతుందని, కానీ నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వారు ఒక్కొక్కరికి రూ.25 వేలతోనే శిక్షణను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని శిక్షణకు పూర్తి అంగీకారం, ఆసక్తి ఉన్నవారు మాత్రమే శిక్షణ పొందాలని సూచించారు. ఆసక్తి ఉన్న ఎస్.హెచ్.జి మహిళ కాని లేక వారి కుటుంబంలో ఎవరో ఒకరు డ్రోన్ శిక్షణలో తర్ఫీదు పొందచ్చని సూచించారు. మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలనేది రాష్ట్ర ప్రభుత్వం సంకల్పమని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జట్టు వెంకటేశ్వరరావు, కెవికె.కోఆర్డినేటర్లు డాక్టర్ కే.మల్లికార్జునరావు, కే.శ్రీనివాస్, బైరాజు ఫౌండేషన్ కోఆర్డినేటర్ పి.భానుమూర్తి, నైపుణ్య శిక్షణ ట్రైనర్ బి,రాకేష్, డిఆర్‌డిఏ, వ్యవసాయ శాఖ అధికారులు, ఎస్‌హెచ్‌జి మహిళలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ మరియు పోస్టర్ ఫ్రీ సిటీగా జగ్గయ్యపేట

**మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర**




**జగ్గయ్యపేట, అక్టోబర్ 8 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణం యొక్క పరిశుభ్రత మరియు సౌందర్యాన్ని కాపాడే ప్రయత్నంలో అన్ని అనధికార ఫ్లెక్స్ బోర్డులు మరియు పోస్టర్లు తొలగింపునకు శ్రీకారం చుట్టామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 13వ తారీకు లోపు మునిసిపల్ పరిమితుల్లో ఏదైనా అనధికార ఫ్లెక్స్ బోర్డులు, బ్యానర్లు లేదా హోర్డింగ్‌లను స్వచ్ఛందంగా తొలగించాలని, వాటినిఏర్పాటు చేసిన వారు తొలగించనిచో 14 అక్టోబర్ నుండి వాటిని తొలగించడానికి మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఈ డిజిటల్ యుగంలో, సోషల్ మీడియా అనేది ప్రచారానికి అత్యంత ప్రభావవంతమైన మరియు విస్తృతంగా ఉపయోగించే వేదిక అని. ప్రతి ఒక్కరూ తమ ప్రచార కార్యకలాపాలను ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లకు మార్చాలని సూచించారు, మున్సిపల్ పరిధిలో గోడలపై ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు అతికించరాదు అని ఆయన కోరారు. మున్సిపల్ మినిస్టర్ నారాయణ ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం కూడా పోస్టర్ ఫ్రీగా ఉండాలని, మంచి ఉద్దేశంతో ఇలా చేస్తున్నామని ఏ రాజకీయ పార్టీ వారైనా సరే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే 48 గంటల్లో వారికి వారే తొలగించాలని దాదాపు పోస్టర్లు అన్నీ కూడా సోషల్ మీడియాలో మాత్రమే కనిపించే విధంగా రాజకీయ పార్టీ నాయకులందరూ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.వ్యాపార సముదాయాల వారు కూడా పోస్టర్లు సోషల్ మీడియా వరకే పరిమితం చేయాలని పిలుపునిచ్చారు, ఇప్పటికే గౌరవ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లామనివారు పట్టణాన్ని పరిశుభ్రంగా,ప్రజలుకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారని తెలిపారు. మున్సిపాలిటీలో అనధికార ఫ్లెక్స్ బోర్డులకు అనుమతి ఉండదనీ. పట్టణం యొక్క అభివృద్ధి మరియు సౌందర్య ప్రమాణాలకు దోహదపడే, పరిశుభ్రమైన మరియు క్రమమైన వాతావరణాన్ని నిర్ధారించడానికి ఇది అమలులో ఉంటుందనీ చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. జగ్గయ్యపేట భవిష్యత్తుకు మేలు చేసే ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు మరియు సంస్థలు సహకరించవలసిందిగా కోరుతున్నామని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. జగ్గయ్యపేట పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, దృశ్యమానంగా ఉంచేందుకు కలిసి పనిచేద్దాం అని పిలుపునిచ్చారు.

# 14 నుంచి అన్ని గ్రామాల్లో "పల్లె పండుగ"



- గ్రామసభలో తీర్మానించిన అన్ని పనులు శ్రీకారం
- జిల్లాలో రూ.51.03 కోట్లతో 423 పనులకు ప్రణాళిక సిద్ధం
- సుమారు రూ.5 కోట్లతోz 578 క్యాటిల్ షెడ్స్ ఏర్పాటు

– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, అక్టోబర్ 8 మనం బ్యూరో :** గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం సెప్టెంబర్ 14న తలపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో గ్రామసభలో తీర్మానించిన అన్ని పనులకు శ్రీకారం చుట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం తలపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంపై మంగళవారం డిప్యూటీ సీఎం రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి భీమవరం కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో "పల్లె పండగ" కార్యక్రమాన్ని ఈ నెల 14 నుంచి 21 వరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను కోరారు. ఆగస్ట్ 23న జరిగిన గ్రామసభల్లో తీర్మానించిన అన్ని పనులకు శంకుస్థాపనలు చేసి, పనులు పూర్తిచేయాలని సంకల్పించినట్లు చెప్పారు. పల్లె పండగ షెడ్యూల్ గురించి ప్రజా ప్రతినిధులకు ముందుగా తెలియజేయాలన్నారు. నరేగాలో (ఉపాధిహామీ) సీసీ, బీటి రోడ్లు, గోకులాలు, ఉద్యాన పంటలు, ఫారంపాండ్స్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో చేపడుతున్న, పూర్తిచేసిన పనుల వివరాలను గ్రామస్తులకు తెలిసేలా డిస్ప్లే బోర్డులను ఏర్పాటుచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో రూ.51.03 కోట్లతో 423 పనులను పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ నెల 14న నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నట్లు చెప్పారు. పల్లె పండగపై ప్రజా ప్రతినిధులకు ముందుగా తెలియజేస్తామని అన్నారు. గ్రామాల్లో చేపడుతున్న పనుల వివరాలను గ్రామస్తులకు తెలిసేలా బోర్డులను ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో చేపట్టబోయే పనుల్లో నూరు శాతం పనులకు పరిపాలన ఆమోదం లభించిందని తెలిపారు. జిల్లాలో రహదారి సౌకర్యం లేని గ్రామాలు చాలా ఉన్నాయని, అందుకే బీటి రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లకు అవసరమైన ఇసుకను పొరుగు జిల్లాల నుండి రప్పించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రహదారి పనులను వచ్చే ఏడాది జనవరి మాసాంతంలోగా పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను వెంటనే బల్క్ బుకింగ్ చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎక్కువ ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనులను నిర్వహించాలని సూచించారు. మంజూరైన పనులకు పని వివరాలతో కూడిన సమాచారాన్ని బోర్డులు ఏర్పాటుచేసి ప్రదర్శించాలన్నారు. మలమూత్ర విసర్జనలు పైపులు ద్వారా డ్రైన్ లలో కలపడం జరుగుచున్నదని, పనులు చేపట్టినప్పుడే వీటిని గట్టిగా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి.నాగేశ్వరరావు, డిపిఓ బి.అరుణ శ్రీ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ సత్కారాన్ని అందుకున్న కార్యదర్శి శ్రీనివాస్



**తాళ్లపూడి, అక్టోబర్ 8 మనం న్యూస్ :** సాధారణ బదిలీలో భాగంగా మండలం లోని వేగేశ్వరపురం కార్యదర్శిగా పని చేస్తూ అన్నదేవరపేట పంచాయతి కార్య దర్శిగా వెళుతున్న డి.ఎస్.సి శ్రీనివాస్‌ను సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు; అధ్యక్షతన గౌరవ సత్కారం, సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీర్ల బ్రహ్మానంద, నున్న కృష్ణ, బత్తిన నాగు, సూలా పోసియ్య మరియు సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, అగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ - కళాజాతరకు డా.బాలచందర్‌కు ఆహ్వానం



**పెనుగొండ, అక్టోబర్ 8 మనం న్యూస్ :** అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ ఐ యస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతి సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో 19, 20 అక్టోబర్ 2024 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బుద్దాల కన్వెన్షన్ హాలునందు 24 గంటల పాటు జరిగే ప్రపంచ తెలుగు సాహిత్య–కళాజాతర కార్యక్రమంలో పాల్గొనేందుకు పెనుగొండ యస్ వికెపి & పి వి జూనియర్ కళాశాల తెలుగు శాఖాధిపతి ప్రముఖ కవి డా. బాలచందర్‌కు ఆహ్వానం అందింది ఈసందర్భంగా కళాశాల పాలకవర్గం ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు డా.బాలచందర్‌కు అభినందనలు తెలిపిన నట్లు ఆయన విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

## పాలకొల్లులో రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలు ప్రారంభం



**పాలకొల్లు, అక్టోబర్ 8, మనం ప్రతినిధి :** పాలకొల్లు కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు టౌన్ హాల్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను రూరల్ శ్రీనివాస్ సీఐ గుత్తుల శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. కాస్మో కల్చరల్ కాంప్లెక్స్ ప్రాంగణంలో అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు, కార్యదర్శి సోమరాజు ఆధ్వర్యంలో కీర్తిశేషులు రుద్రరాజు పద్మరాజు మెమోరియల్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు రెండు రోజులపాటు నాలుగు విభాగాల్లో నిర్వహించనున్నారు. ఈ పోటీల ప్రారంభ సభకు రుద్రరాజు సత్యనారాయణ రాజు అధ్యక్షత వహించారు. ఈ సభలో రాజా సూరిబాబు, కె.వి.కృష్ణ వర్మ, బూన్ రాజు, వీరవల్లి మోహన్ కళ్యాణ్ కుమార్, చేకూరి సూరిబాబు పాల్గొన్నారు. అదేవిధంగా టౌన్ హాల్ లో టెన్నిస్ పోటీలను కూడా సిఐజి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ పోటీలు కూడా పోలిశెట్టి రాధాకృష్ణ, ముచ్చర్ల ఆదినారాయణ నేతృత్వంలో జరుగుతున్నాయి.

## పెనుగంచిప్రోలు గ్రామ రక్షిత మంచినీటి సరఫరా పైపులైన్ శాశ్వత పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట, అక్టోబర్ 8 మనం న్యూస్ :** పెనుగంచిప్రోలుకు మంచినీటి సరఫరా చేసే పైపులైన్ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ అన్నారు. ఇటీవల వచ్చిన వరదల కారణంగా పెనుగంచిప్రోలు మంచినీటి పైపులైను దెబ్బతిన్నది. దాని మరమ్మత్తు పనులను మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్థానిక నాయకులు మరియు అధికారులతో కలిసి పరిశీలించారు. మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతోనూ నేతలతోనూ చర్చించారు. సాధ్యమైనంత తొందరగా పైప్ లైన్ మరమ్మత్తు పనులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మ కుమారిమరియు గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 48 ఎంపీ సోనీ ఏఐ కెమెరాతో టెక్నో పాప్ 9




**గాంధీనగర్, అక్టోబర్ 8 మనం న్యూస్ :** సరికొత్త కూల్, కలర్‌ఫుల్ పాప్;9 5జిని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు టెక్నో వెల్లడించింది. జెన్ ఆల్ఫా, కళాశాల విద్యార్థులు, ట్రెండ్‌సెట్టర్‌ల కోసం రూపొందించబడిన ఈ స్మార్ట్‌ఫోన్ ప్రతి ఒక్కరికీ 5జిని అందుబాటులో ఉంచుతుంది. మిడ్‌నైట్ షాడో, అజూర్ స్కై, అరోరా క్లౌడ్ వంటి కళ్లు చెదిరే రంగుల్లో ఈ ఫోన్ అందుబాటులో ఉంది. ఈ విభాగంలో మొదటిసారిగా 48 మెగా పిక్సెల్ సోనీ ఏఐ కెమెరా, విభాగంలో; మొదటి 5జిని ఎన్.ఎఫ్.సి.తో పాటు నాలుగు సంవత్సరాలకు పైగా లాగ్ ఫ్రీ అనుభవాన్ని కలిగి ఉన్న పాప్;9 5జి;కేవలం రూ. 8,499 ప్రారంభ ధర నుండి లభ్యమవుతుంది.

## షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన ఐస్ ఫ్యాక్టరీ

- పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట అక్టోబర్ 8 మనం న్యూస్ :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఐస్ ఫ్యాక్టరీ కాలిపోగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పరిశీలించి పార్టీపరంగా ప్రభుత్వపరంగా అండగా ఉంటామని దాని యజమాని దేవరశెట్టి రాంబాబుకు ధైర్యం చెప్పారు. పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన దేవరశెట్టి రాంబాబు ఐస్ ఫ్యాక్టరీ సోమవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య షార్ట్ సర్క్యూట్ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి షార్ట్ సర్క్యూటివ్ కి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అధికారులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళతామని పార్టీ పరంగా ప్రభుత్వపరంగా అండగా ఉంటామని అన్నారు.